# ECHO OF HIS CALL

## ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE (ECHO GROUP)

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII | YEAR OF OUR LORD JESUS CHRIST, MARCH 2022 | NO. 4


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**
**- కీర్తనలు 97 : 1-9**

1. యెహోవా రాజ్యము చేయుచున్నాడు,
భూలోకము ఆనందించునుగాక ద్వీపములన్నియు
సంతోషించునుగాక.
2. మేఘాంధకారములు ఆయన చుట్టు నుండును
నీతి న్యాయములు ఆయన సింహాసనమునకు
ఆధారము.
3. అగ్ని ఆయనకు ముందు నడచుచున్నది అది
చుట్టునున్న ఆయన శత్రువులను కాల్చివేయుచున్నది.
4. ఆయన మెరుపులు లోకమును ప్రకాశింపజేయు
చున్నవి భూమి దాని చూచి కంపించుచున్నది.
5. యెహోవా సన్నిధిని సర్వలోకనాథుని సన్నిధిని
పర్వతములు మైనమువలె కరగుచున్నవి.
6. ఆకాశము ఆయన నీతిని తెలియజేయుచున్నది
సమస్త జనములకు ఆయన మహిమ కనబడుచున్నది
7. వ్యర్థ విగ్రహములను బట్టి అతిశయపడుచు
చెక్కిన ప్రతిమలను పూజించువారందరు
సిగ్గుపడుదురు సకల దేవతలు ఆయనకు
నమస్కారము చేయును.
8. యెహోవా, సీయోను నివాసులు ఆ సంగతి విని
నీ న్యాయవిధులను బట్టి సంతోషించుచున్నారు
యూదా కుమార్తెలు ఆనందించుచున్నారు.
9. ఏలయనగా యెహోవా, భూలోకమంతటికి
పైగా నీవు మహోన్నతుడవై యున్నావు సమస్త
దేవతలకు పైగా నీవు అత్యధికమైన ఔన్నత్యము
పొందియున్నావు.

# ద్రాక్షావల్లి, అంజూరపు మరియు ఒలీవ చెట్లు!

## The Vine, the Fig and the Olive!


సహోదరుడు. యమ్. పాల్‌రాజ్


మూడు మొక్కలు లేక చెట్లు తమిళనాడు ప్రజల జీవితములలో వరి, కొబ్బరి మరియు అరటివలె ఇశ్రాయేలు ప్రజల జీవితములలో అల్లుకొని పోయాయి. ఇశ్రాయేలు కొండలు మరియు లోయలతో కూడుకొనిన దేశము, ఇది పరలోకపు వర్షమును తీసుకొంటుంది. అయితే దాసులుగా 430 సంవత్సరములు ఇశ్రాయేలీయులు జీవించిన ఐగుప్తువంటిదికాదు. ఐగుప్తులో, ఇశ్రాయేలీయులు వారి విత్తనమును విత్తి కూరగాయల తోటవలె పాదములతో నీటిని కట్టుదురు! అక్కడ దేశము నైలునదిచేత తడుపబడుతుంది! ( ద్వితీయోప....11 : 10,11).

పైన చెప్పబడిన మూడు మొక్కలు మరియు చెట్లు ఇశ్రాయేలు దేశములో ముఖ్యముగా నిలిచియుంటాయి. హబక్కూకు పుస్తకములో ప్రవక్త ఈ విధముగా ప్రకటించడము స్పష్టముగా చూస్తాము. అంజూరపు చెట్లు పూయకుండినను ద్రాక్షాచెట్లు ఫలింపకపోయినను ఒలీవచెట్లు కాపులేకయుండినను..... నేను యెహోవాయందు ఆనందించెదను నా రక్షణకర్తయైన నా దేవుని యందు నేను సంతోషించెదను (హబక్కూకు 3:17,18). జీవమును మరియు ఆర్థికవ్యవస్థను బ్రతికించే ద్రాక్షచెట్టు, అంజూరపు చెట్లు మరియు ఒలీవచెట్లు ఫలింపకపోయినను, నేను యెహోవా యందు ఆనందించెదనని ప్రవక్త ప్రకటించాడు. ఈ చెట్లు మరియు మొక్కలు ఇశ్రాయేలులో జీవమును కాపాడును!

యేసుక్రీస్తు తన పరిచర్య కాలములో, అనేకసార్లు ఈ మొక్కలు లేక చెట్లను తన బోధలలో ఉదహరించాడు. యేసు ఈ విధముగా చెప్పాడు- నేను ద్రాక్షావల్లిని, మీరు తీగెలు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు (యోహాను 15:5). ఇశ్రాయేలీయుల వివాహము లలో ద్రాక్షారసము అనేది చాలా ప్రాముఖ్యమైన పద్ధతి. మనము దీనిని కానాలో జరిగిన వివాహమందు చూడగలము, అక్కడికి యేసును, ఆయన శిష్యులును మరియు తల్లియైన మరియయు పిలువపబడిరి (యోహాను 2:1,2). మత్తయి 24:32 నందు యేసు ఈ విధముగా చెప్పాడు-అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపుకొమ్మ లేతదై చిగిరించునప్పుడు వసంతకాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. నోవహు రెండవసారి పావురమును పంపినప్పుడు, అది తన నోటితో త్రుంచబడిన ఒలీవ కొమ్మను పట్టుకొని వచ్చెను, అది నీళ్లు భూమిమీద నుండి తగ్గిపోయెనని నోవహునకు తెలియునట్లు సూచిస్తుంది (ఆదికాండము 8:11). రాత్రి భోజనము తరువాత, యేసు మరియు అతని శిష్యులు ఒక కీర్తన పాడి ఒలీవల కొండకు వెళ్లారు (మార్కు 14:26). కాబట్టి, ద్రాక్షచెట్టు, అంజూరపు చెట్టు మరియు ఒలీవచెట్టు ఇశ్రాయేలు ప్రజల జీవితములనుండి వేరుచేయలేము.


...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*



> నీవు యెహోవాయందు ఆనందించెదవు దేశముయొక్క ఉన్నతస్థలములమీద
> నేను నిన్నెక్కించెదను నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును నీ యనుభవములో ఉంచెదను
> యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే (యెషయా 58:14)

క్రీస్తునందు ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామములో మీకు ప్రేమపూర్వకమైన శుభములు తెలియజేయుచున్నాము.

మీరు మరియు మీ ప్రియులు దేవుని కృపచేత చక్కగా ఉన్నారని నేను నిరీక్షించుచున్నాను. నేను మరియు నా సహకారులు మిమ్ములను మరియు మీ అవసరములను ప్రతిదినము కృపాసింహాసనము ఎదుట ఎత్తిపట్టుచున్నాము. ప్రపంచమంత గొప్ప విపత్తు సంభవించుచున్న ఈ సమయమున మీరు దేవుని ప్రత్యేక కాపుదలను అవసరమై యున్నామని మేము ఎరుగుదుము. అన్ని దేశాల ప్రజలు గొప్ప భయము క్రింద జీవించుచున్నారు.

ప్రతిదినము మేము అనేకమంది సహోదర మరియు సహోదరీమణులనుండి ప్రార్థనా మనవులను పొందుకొనుచున్నాము. పోస్టుకార్డు, ఫోన్‌కాల్, ఉత్తరము, ఈ-మెయిల్ అను మొదలగువాటి ద్వార మా కార్యాలయమునకు వచ్చు ప్రతి ప్రార్థనా మనవిని నిర్లక్ష్యము చేయకుండ మేము వాటికొరకు ప్రార్థన చేయుచున్నాము. మీవంటి సహోదర మరియు సహోదరీమణుల జీవితములలో దేవుడు నిజముగా పనిచేయుచున్నాడు.

ప్రపంచమంతట వైరస్ జ్వరము నిలిచియున్న కారణముచేత భయపడుచు దేవుని సేవకులలో అనేకులు మరియు సహోదరులు వారి ఆత్మసంబంధమైన వేగమును తగ్గించారు. మీరు వారిలో ఒకరా?

అది మంచిది కాదు. గతములో ప్రార్థన ద్వార మీ జీవితములో సంభవించిన ఆశ్చర్యకరమైన సంగతులను గూర్చి మీరు ఆలోచించాలి. మీరు ప్రార్థనలేని జీవితము, సంఘమును నిర్లక్ష్యము చేయుట మరియు కాపరిని నిర్లక్ష్యము చేయుట మీ దశమభాగములలో మరియు అర్పణలలో అపనమ్మకస్థులుగా ఉండుటచేత మిమ్ములను కాపాడువాడైన యేసుక్రీస్తును మీరు బాధపరచి ఆయనను అప్పగించినవారై యుండవచ్చును. ఇప్పుడు ప్రభువైన దేవుడు మీ స్థితినుండి లేవనెత్తుమని మీ ఆత్మను ప్రేరేపించుచున్నాడు మరియు ఈ వర్తమానము ద్వార ముందుకు సాగుము.

ఈ లోకపు ప్రమాదములనుండి దేవుడు మీ ప్రాణమును కాపాడినందుకు కృతజ్ఞతకలిగిన హృదయముతో దయచేసి మీ ఆత్మసంబంధ కార్యక్రమములను తిరిగి ప్రారంభము చేయుము. ఆయన ఖచ్చితముగా మీ అక్కఱలను తీర్చును. ఆయన రాబోవు దినములలో కూడ ఫలవంతమైన జీవితము జీవించుటకు ఆయన నిన్ను నడిపించును. మేము మా ప్రార్థనల ద్వార మీ వెనుక ఉండి సహాయము చేయుచున్నాము.

ప్రపంచములో జరుగుచున్న సంఘటలన్నియు సూచించునది ఏమనగా మన ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకమునకు తీర్పు తీర్చుటకు త్వరగా రాబోవుచున్నాడు. ప్రభువైన యేసుక్రీస్తు కొరకు నమ్మకమైన జీవితము జీవించుటకు మీ జీవితమును ఆయనకు సమర్పించుకొనుము. దయాళుడైన దేవుడు మీకు కావలసిన కృపను మీకు అనుగ్రహించును గాక.

దయచేసి ప్రతిధ్వనించుపిలుపు కొరకు నిరంతరము ప్రార్థించుము మరియు సహకరించుము. నిజముగా, మీ ప్రార్థనలకు మరియు సహకారమునకు గొప్ప అవసరత ఉన్న ఈ సమయము అనుకూలమైన సమయము. సహోదరుడు యమ్. పాల్‌రాజ్ మరియు పాస్టర్ యమ్. ముత్తు అను వీరు మా ప్రియమైన సహకారులుగా ఉన్నారు మరియు వీరు తమ అనారోగ్యములనుండి త్వరగా కోలుకొనునట్లు మీరు ప్రత్యేకముగా ప్రార్థించవలసినదిగా మేము మిమ్ములను కోరుకొనుచున్నాము.



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com


**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

ప్రస్తుతము మా సంఘములు, పాఠశాలలు, రెసిడెన్షియల్ బైబిల్ కళాశాలలు ఇంకా ప్రారంభము కాలేదు. వైరస్ జ్వరము తీసివేయబడునట్లు ప్రార్థించుము మరియు ప్రపంచములోని ప్రజలందరు తిరిగి మునుపటి స్థితికి వచ్చునట్లు ప్రార్థించుము.

మీకు సమయము ఉన్నట్లయితే, మీరు మా నుండి తాజా వార్తలు పొందుకొనుట కొరకు ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ చానెల్‌ను చూడవచ్చును. మేము మిమ్ములను ఎంతగానో ప్రేమించు చున్నాము మరియు మీ క్షేమము పట్ల ఆసక్తిని కలిగియున్నాము.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాష్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్
(+91) 98412 71858 / 98410 71858,
E.mail : samselvaraj333@gmail.com

1వ పేజి తరువాయి భాగము.....

## ద్రాక్షావల్లి

నీవు ఐగుప్తులోనుండి యొక ద్రాక్షావల్లిని
తెచ్చితివి అన్యజనులను వెళ్లగొట్టి దాని
నాటితివి
దానికి తగిన స్థలము సిద్ధపరచితివి దాని వేరు
లోతుగా పారి అది దేశమంతటను వ్యాపించెను
దాని నీడ కొండలను కప్పెను దాని తీగెలు
దేవుని దేవదారు వృక్షములను ఆవరించెను.
దాని తీగెలు సముద్రము వరకు వ్యాపించెను
యూఫ్రటీసు నది వరకు దాని రెమ్మలు
వ్యాపించెను.
త్రోవను నడుచువారందరు దాని
తెంచివేయునట్లు దానిచుట్టునున్న కంచెలను
నీవేల పాడుచేసితివి?
అడవి పంది దాని పెకలించుచున్నది
పొలములోని పశువులు దాని
తినివేయుచున్నవి.
సైన్యములకధిపతివగు దేవా, ఆకాశములో
నుండి మరల చూడుము ఈ ద్రాక్షావల్లిని
దృష్టించుము.
నీ కుడిచేయి నాటిన మొక్కను కాయుము
నీ కొరకు నీవు ఏర్పరచుకొనిన కొమ్మను
కాయుము (కీర్తనలు 80 : 8-15).

ఇక్కడ ప్రభువు ఐగుప్తులోనుండి ద్రాక్షావల్లిని తెచ్చి, దేశములను వెళ్లగొట్టి కనానులో నాటాడు. అది మంచి ఫలములను ఇవ్వాలని ప్రభువు దానినుండి ఆశించాడు. అయితే అయ్యో అది పుల్లని ద్రాక్షలను ఇచ్చెను! అది లోనికి పాతుకొని పోయి దేశమంతటిని వ్యాపించినది. దాని ప్రభావము దేశాలమీదంతట వ్యాపించినది మరియు అది సర్వాధికారిగా పరిపాలన చేయుచున్నది. కాబట్టి, ప్రభువు దాని కంచెలను విరుగగొట్టాడు మరియు దాని ద్వార వెళ్లు ప్రజలు దాని పండ్లను వారి యిష్టప్రకారముగా తెంచివేశారు మరియు ఎలుగుబంటి మరియు అడవి జంతువులు దానిని వేళ్లతో పైకి తీసుకొనివచ్చాయి ఏలయనగా దేవుడు దాని అంచులను విరుగగొట్టాడు. ప్రవక్తయైన ఆసాపు విరిగిపోయిన కంచెను చూడమని మరియు దానిని దర్శించుమని ప్రభువును వేడుకొన్నాడు.

ప్రభువుయొక్క ద్రాక్షతోట ఇశ్రాయేలీయులైయున్నారు (యెషయా 5:7). ఐగుప్తులో తాను ఎన్నుకొనిన ఇశ్రాయేలీయులు దాసులుగా ఉన్నప్పుడు వారిని మోషే నాయకత్వము క్రింద అక్కడినుండి తీసుకొనివచ్చాడు. ఆయన కనానీయులను వెళ్లగొట్టి తన ప్రజలను అక్కడ స్థిరపరచాడు. వారు కనాను దేశములో విస్తరించి దావీదు నాయకత్వము క్రింద బలమైన రాజ్యముగా మార్పుచెందారు. అతడు తన శత్రువులను జయించి వారు పన్ను చెల్లించునట్లుగా చేశాడు. ఇశ్రాయేలు పేరు సర్వభూతలమంత వ్యాపించినది మరియు నాయకుడుగా మార్పుచెందాడు. అయితే రాజైన సొలొమోను కాలములోనే రాజ్యము క్షీణించుటకు ప్రారంభమయినది ఏలయనగా అతడు ఇతర దేశస్థుల స్త్రీలను వివాహము చేసుకొనిన కారణమున అతడు ఇతర దేవతలను అనుసరించువాడుగా అయ్యాడు. అతని కుమారుడైన రెహబాము పరిపాలన కాలములో రాజ్యము ఇశ్రాయేలు మరియు యూదాగా అనగా రెండు భాగములుగా చీలిపోయినది.

ఇశ్రాయేలు ప్రజలు సమరయను ప్రధాన కార్యాలయముగా చేసుకున్నారు మరియు యూదావారు యెరూషలేమును ప్రధాన కార్యాలయముగా చేసుకున్నారు. ఇశ్రాయేలు మొదటి రాజైన యెరోబాము రెండు బంగారు దూడలను తయారు చేయించి దానులో ఒకటిని మరియు బెయేర్షెబానందు మరొకదానిని ఉంచాడు. ఈ దేవతలే వారిని ఐగుప్తులోనుండి తీసుకొనివచ్చారని అతడు వ్యవహరించడము చేత ఫరో చేతినుండి వారిని విడిపించిన సైన్యములకు అధిపతియైన దేవుడిని తిరస్కరించాడు. వారు మోషే మరియు యెహోషువాలచేత నడిపించబడినప్పటికి తాను ఎన్నుకొనిన ప్రజలను వాస్తవమునకు తానే నడిపించాడు, రాజులను త్రోసివేసి తాను వాగ్దానము చేసిన దేశములో వారిని ఉంచాడు. తరువాత వారు సర్వశక్తుడైన దేవుడిని తిరస్కరించి అన్యదేవతలను హత్తుకున్నారు. ప్రతి చెట్టు క్రింద దాదాపు విగ్రహములను మరియు ఉన్నత స్థలములను ఏర్పరచుకొని వాటిని వారి దేవతలుగా ఆరాధించారు. ఈ ద్రోహములో, ఇశ్రాయేలు యూదావారి కన్న ముందుగా ఉండిరి! ప్రభువు వారిపై కోపగించి వారిని అన్యరాజులకు అప్పగించాడు! క్రీస్తు పూర్వము 722వ సంవత్సరములో అష్షూరీయులు ఇశ్రాయేలీయులను తమ దేశమునకు తీసుకొనిపోయారు

**Statement about ownership and other particulars about the Newspaper Echo of His Call (Telugu) - Form IV (See Rule 8)**

| | | |
|---|---|---|
| 1. Place of Publication | : | **New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah Sahib 2nd Street, Chepauk, Chennai - 600 005.** |
| 2. Periodicity | : | **Monthly** |
| 3. Printer, Editor, Owner & Publisher | : | **S. Sam Selva Raj** (Same Address) |
| 4. Nationality | : | **Indian** |

I **S. Sam Selva Raj**, hereby that the particulars given above are true to the best of my knowledge and belief.

March 2022 **S. Sam Selva Raj.**

మరియు యూదావారు బబులోనువారిచేత క్రీస్తు పూర్వము 586వ సంవత్సరములో చెరగొనిపోయారు. వారు సర్వశక్తుడైన దేవుడిని తిరస్కరించి ఇతర దేవతలను అనుసరించటముచేత ఈ సంఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రవక్తయైన ఆసాపు దేవుడు ఏర్పరచుకొనిన ప్రజల పరిస్థితిని చూచి విలపించాడు ఏలయనగా వారి ద్రోహమువలన దేవుడు వారి కాపుదలను తీసివేశాడు.

మంచి ఫలములు ఫలించవలసిన ద్రాక్షాచెట్టు పుల్లని ద్రాక్షలను అనుగ్రహించెను! మరియు తన స్వంత నాశనమును అది తెచ్చుకొనినది.

ఈరోజు కూడ యేసు రక్తము ద్వార ప్రజలు దేవుని మందలోనికి వచ్చుదురు, కొంతకాలము ప్రకాశించుదురు తరువాత దేవుని మందలో నుండి బయటికి వెళ్లి సాతాను సహవాసములో సమయమును గడుపుదురు. సాతాను వారిని నాశనమువైపునకు నడిపించును అను విషయమును అరుదుగా గ్రహించుదురు. వాక్యము సెలవిచ్చునదేమనగా- దొంగ దొంగతనమును, నరహత్యను మరియు నాశనమును తీసుకొనివచ్చును ( యోహాను 10 :10). మన పూర్వీకులవలె మనము ప్రవర్తించకుండ సాతాను తంత్రములను మనము ఎరిగినవారమై మెలకువగా ఉండి మనలను మనము కాపాడుకోవాలి.

ద్రాక్షావల్లి ప్రేమింపదగినది మరియు ఇష్టమైనది, ఫలములను ఇచ్చునది. ఇది ఒక కాలములో ఫలములను ఇచ్చు మొక్కయై ఉంటున్నది. వ్యవసాయదారులు శ్రమతో భూమిని సిద్ధపరచుదురు మరియు దాని చుట్టు త్రవ్వుదురు మరియు ఎరువు వేయుదురు. మొక్క పెరిగినప్పుడు అది పందిరిమీద వ్యాపించాలి! ఫలములు ఇవ్వని శాఖలను తీసివేయాలి మరియు ఫలించు శాఖలను మాత్రమే పెరుగుటకు అనుమతించాలి. వ్యవసాయదారుడు శాఖలను ఖచ్చితముగా గుర్తించును. యేసు చెప్పినదేమనగా- నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును, ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును (యోహాను 15 : 1,2).

ద్రాక్షావల్లివలె, తమలపాకు భారతదేశము లోని అనేక భాగములలో పెరుగును, ప్రత్యేకముగా తమిళనాడునందు. ఇది కూడ ద్రాక్షావల్లివలె పెరుగును. నా బందువులలో ఒకరికి తమలపాకు తోట ఉన్నది. తోటకు కావలసిన ప్రదేశము ప్రత్యేకముగా ఎన్నుకొనబడి సిద్ధపరచబడుతుంది. 4 మరియు 5 అడుగుల వరకు పైన ఉన్న మట్టి తీసివేయబడుతుంది మరియు క్రింద ఉన్న మట్టి సరిగ్గా త్రవ్వబడుతుంది మరియు ఇతర స్థలములనుండి ప్రత్యేకమైన మట్టి ఇసుకతో కలుపబడి 2 మరియు 3 అడుగులు ఎత్తువరకు నింపబడుతుంది. ఇతర చెట్ల వ్రేళ్లు తోటలోనికి రాకుండ జాగ్రత్త తీసుకొనబడుతుంది. నాగేటి చాల్లు త్రవ్వబడతాయి మరియు ఇసుకతో కలుపబడిన మంచినేలతో నింపబడుతుంది. తరువాత సాప్లింగ్ ( తమలపాకు శాఖ భాగము) క్రమముగా నాటబడుతుంది. దానికి నీరు చక్కగా పెట్టబడుతుంది మరియు నీరు నిలువఉండకుండ అత్యధికమైన జాగ్రత్త తీసుకొనబడుతుంది. తమలపాకు శాఖ భాగము మొలిచి పెరుగుటకు ప్రారంభించును. పెరిగిన ద్రాక్షావల్లి ఒక కఱ్ఱ సహాయముతో కట్టబడుతుంది. సాధారణముగా కఱ్ఱ తేలికపాటి చెట్ల కొమ్మలు అనగా ప్రత్తి చెట్టు, మునగచెట్టు మరియు అడవి మునగ చెట్ల యొక్క శాఖలు. ప్రత్తి చెట్లు పెరిగినప్పుడు ఫలములను ఫలిస్తాయి మరియు పూర్తిగా పెరిగినప్పుడు లోపల నిండుగా ప్రత్తిని కలిగియుండి ఎండిపోతాయి. ప్రత్తి దిండులను మరియు పరుపులను తయారుచేయుటకు ఉపయోగపడుతుంది. మునగచెట్టు ఆకర్షితమైన చెట్టు మరియు ఇది ఆకులను మరియు ఫలములను ఇస్తుంది. ఆకులు కూరగాయలుగా ఉపయోగపడతాయి మరియు లేత ఫలములు ఎండిపోకమునుపే కోసివేయుట జరుగుతుంది. లేత ఫలములు (మునక్కాయలు) హోటళ్లలో మరియు ఇండ్లలో మంచి ఆహారముగా ఉన్నది. అడవి మునగచెట్టు ఆకులు ఎరువుగా మాత్రమే ఉపయోగపడతాయి మరియు దాని యొక్క బలమైన కాండము పడవలు మరియు కొయ్య పలకలతో చేసిన బల్లను తయారు చేయుటకు ఉపయోగిస్తారు. కొంతమంది ప్రజలు అదనపు ఆదాయము కోసరము అరటిని కూడ నాటడము జరుగుతుంది.

లేత తమలపాకు ఆకులు డబ్బు పంటగా పరిగణించబడినది. అవి వైద్య ఉద్దేశములకు ఉపయోగించబడతాయి. ప్రజలు ఆ ఆకులను సున్నముతో కలిపి నములుదురు. సాధారణముగా మునలివారు ఒక అలవాటుగా దానిని చేయుదురు. కొందరు దానికి బానిసలుగా మారిపోయారు!

దాదాపు పవిత్రత పాటించబడుతుంది. అన్ని సమయములలో ప్రజలందరు ప్రత్యేకముగా స్త్రీలు ఈ తోటలోనికి అనుమతించబడరు.

## ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టు!

ఒకసారి యేసుక్రీస్తు ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టు విషయమును ప్రస్తావించాడు. ఆయన దానిలో పండ్లను వెదకాడు. అయితే అది పూర్తి ఆకులతో మాత్రమే నింపబడియున్నది. ద్రాక్షాతోట యజమాని మూడు సంవత్సరములనుండి దానియందు పండ్లు వెదకుచు వచ్చాడు, అయితే దానియందు పండ్లను కనుగొనలేకపోయాడు. యజమాని తోటమాలితో ఈ విధముగా చెప్పాడు- దీనిని నరికివేయుము, దీనివలన ఈ భూమియు ఏల వ్యర్థమైపోవలెను.

...... తరువాయి భాగము 6వ పేజిలో

నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,
వెలచెర్రి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.
ECHO OF HIS CALL 1969-2019 (ECHO GROUP)
మీడియమ్: హింది /తమిళ్
Regd. Candidate for Membership ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI ECHO OF HIS CALL Estd. 1969
సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము
సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు
అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org
✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చుటలో పాలిభాగస్థులు

భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## మార్చి 19 2022 నుండి ఏప్రిల్ 18 2022 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

**మార్చి 19 :** మా ప్రియుడు మరియు సహోదరుడు, ఉపసంపాదకుడైన యమ్.పాల్‌రాజ్ మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల చైర్మెన్ అయిన యమ్. ముత్తు గారి ఆరోగ్య విషయములో దేవుడు దయచూపించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 20 :** మా బైబిల్ కోర్ మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 21 :** 1969వ సంవత్సరమునుండి మా మాస పత్రిక పరిచర్యకు మేము సమర్పణ కలిగి పనిచేయుటకు ఆయన ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 22 :** మా మాస పత్రిక పరిచర్య ద్వార సువార్త అందని ప్రదేశములకు సువార్తను అందించుటలో మమ్ములను ఆయన ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 23 :** గత నెలలో మా అక్కఱలను దేవుడు తీర్చినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 24 :** పలురకములైన పరిచర్యల ద్వార సువార్తను వ్యాపింపజేయుటకు మా సీనియర్ పాస్టరుగారికి దేవుడు ఇచ్చిన సమర్పణను బట్టి దేవుని స్తుతించుడి.

**మార్చి 25 :** ప్రతిధ్వనించుపిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

**మార్చి 26 :** మా నెహెమ్యా బైబిల్ కళాశాలలను దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 27 :** మా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ఇతర ఉద్యోగస్థులను బట్టి దేవుని స్తుతించుడి.

**మార్చి 28 :** మా సువార్త ముద్రణాయంత్రము మరియు శక్తివంతమైన పనివారితో అది నిరంతరము పనిచేయుచున్నందుకు దేవుని స్తుతించుడి.

**మార్చి 29 :** మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

**మార్చి 30 :** ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యలను కోవిడ్-19 కాలమునందు దేవుడు ఆశీర్వదించినందుకు ఆయనను స్తుతించుడి.

**మార్చి 31 :** మా ప్రార్థన భాగస్వాములు, చందా భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు, వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

**ఏప్రిల్ 01 :** మా సంఘములోనికి అభిషేకముతో నూతన విశ్వాసులను ఆశీర్వదించి-నందుకు ఆయనను స్తుతించుడి.

**ఏప్రిల్ 02 :** మన దేశమును ఆయన కాపాడుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

**ఏప్రిల్ 03 :** మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి కాపాడుచున్నందుకు ఆయనను స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

**ఏప్రిల్ 04 :** ఆంగ్ల ఉపసంపాదకుడు మరియు సహోదరుడైన యమ్ పాల్‌రాజ్ మరియు మా నెహెమ్యా బైబిల్ కళాశాల చైర్మెన్ అయిన యమ్. ముత్తు అను వీరిద్దరు తమ అనారోగ్యములనుండి త్వరగా కోలుకొనునట్లు ప్రార్థించుడి.

**ఏప్రిల్ 05 :** అన్ని దేశాల ఐక్యత మరియు సమాధానము కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 06 :** ఎటువంటి ఆటంకము లేకుండ మా సీనియర్ పాస్టర్‌గారు తన జీవిత చరిత్రను పూర్తిచేయుటకు దేవుడు తన విస్తారమైన ఆశీర్వాదములను అనుగ్రహించునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 07 :** మా సంస్థ, ఉద్యోగులందరు మరియు వారి కుటుంబముల యొక్క ప్రయోజనము కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 08 :** మా ఆన్‌లైన్ వేదాంత హింది తరగతుల కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 09 :** మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు వారి విస్తరణ కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 10 :** ప్రపంచములో నుండి కోవిడ్ -19 మరియు ఒమిక్రాన్ వైరస్‌లు తొలగించ-బడునట్లు దేవుని ప్రత్యేక కృప కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 11 :** మత్తు పదార్థములకు బానిసలైనవారు మరియు చెడు మాలు చేయువారు వాటినుండి విడుదల పొందునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 12 :** మా ఆర్థిక అక్కఱలన్నియు మరియు శారీరక అక్కఱలన్నిటి కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 13 :** ఐక్యత మరియు అభివృద్ధియందు మన దేశము బలమగునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 14 :** మా ఉత్తర భారతదేశ మిషనరీలు మరియు వారియొక్క క్షేమము కొరకు ప్రార్థించుము.

**ఏప్రిల్ 15 :** సువార్త అందని ప్రదేశములకు సువార్తను వ్యాపింపజేయుటకు దేవుడు మమ్ములను బలపరచునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 16 :** అన్నిరకాల విశ్వాసములు కలిగిన ప్రజల మధ్య ఐక్యత ఉండునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 17 :** ప్రతి విధమైన మార్గములో మా పరిచర్యలు విస్తరించునట్లు ప్రార్థించుము.

**ఏప్రిల్ 18 :** పనివారి జీతములు, ముద్రణా కాగితములు, పోస్టేజ్ మరియు మా పరిచర్యలకు సంబంధించిన రవాణ అను మొదలగువాటిలో మా ఆర్థిక అక్కఱలకొరకు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము..

అయితే తోటమాలి ఇంకొక సంవత్సరము ఉండనిమ్మని యజమానిని బ్రతిమాలుకున్నాడు మరియు ఆ సంవత్సర కాలములో దాని చుట్టు త్రవ్వి ఎరువు వేయుదునని చెప్పాడు. ఫలితములు ఇచ్చుటయందు ప్రాముఖ్యతను గురించి యేసు మాట్లాడుచుండెను. ఆయన దీనిని ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టు ఉపమానము ద్వార తెలియజేశాడు (లూకా 13 : 6-9). ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టు నాటబడటము అనేది దానికి అది అధికము. అయితే అది అక్కడ తన ఉనికిని కాపాడుకోవడము కొరకు ఫలములు ఫలించలసి యున్నది.

ద్రాక్షతోట ఇశ్రాయేలు ప్రజలను సూచిస్తుంది. అంజూరపు చెట్టు ఇశ్రాయేలు యొక్క వ్యయము వలన చెల్లబడియైన అన్యజనులను సూచిస్తుంది. అన్యజనులు ఫలితములను లేక ఫలములను ఇవ్వాలని దేవుడు ఎదురుచూచుచుండెను. మంచి ఫలము ఫలింపని ప్రతి చెట్టు నరకబడి అగ్నిలో పడవేయబడటము అనేది ప్రభువు యొక్క చట్టమై ఉంటున్నది (మత్తయి 3:10). కాబట్టి, అంజూరపు చెట్టు అనగా అన్యజనులు ఉనికి కలిగియుండుట కొరకు మంచి ఫలములు ఇవ్వవలసినవారై యున్నారు. తోటమాలియైన యేసుక్రీస్తు మరొకసంవత్సరము అంజూరపు చెట్టునకు ఇవ్వమని ఆ సంవత్సరము దాని పట్ల ఎక్కువ శ్రద్ధతీసుకొని ఎరువు వేసి ఇంకా ప్రయాసపడుదునని తండ్రిని వేడుకున్నాడు. చెట్టు విషయములో ప్రత్యేక శ్రద్ధ తీసుకొనడము అనేది వరిశుద్ధాత్మను సూచిస్తుంది అనగా విశ్వాసి బలముగా పెరుగుటకు మరియు ఫలములు ఫలించుటకు పరిశుద్ధాత్ముడు సహాయము చేయును. బహుగా ఫలించుటకు తనయందు నిలిచియుండాలని యేసు ప్రజలను తెలియజేశాడు! (యోహాను 15 : 5).

తన సింహాసనముమీద కూర్చున్న తండ్రి సూర్యుని క్రింద ఉన్న ప్రతి మనిషిని చూస్తున్నాడు మరియు ఆయన తన కనుదృష్టిచేత వారిని పరిశీలించుచున్నాడు (కీర్తనలు 11 : 4).

భూజనులకు తీర్పుతీర్చుటకై
యెహోవా వేంచేయుచున్నాడు న్యాయమును
బట్టి లోకమునకు తన విశ్వాస్యతను
బట్టి జనములకు ఆయన తీర్పు తీర్చును
(కీర్తనలు 96 : 13).

ప్రపంచములోని ప్రజలను (అన్యజనులను) చీకటిలోనుండి వెలుగులోనికి తెచ్చుటకు దేవుడు ప్రత్యేక ప్రణాళికను కలిగియున్నాడు. సాతానుకు వెల చెల్లించి వాని కబంధహస్తముల నుండి విడిపించుటకు దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును పంపించాడు. యేసుక్రీస్తు తన రక్షణ కొరకు సిలువలో చనిపోయాడని విని సిలువనైపు చూచి ఒప్పుకొన్నట్లయితే, ఆయన వారి పాపమును క్షమించి వారిని తన కుమారులుగా మరియు కుమార్తెలుగా చేయును (యోహాను 1 : 12, 3 : 16).

ప్రభువైన దేవుడు తిరుగుబాటుదారుడైన పౌలును అన్యజనులకు సువార్త చెప్పుటకు ఏర్పరచుకున్నాడు. ఎవరు నశింపవలెనని ఇచ్ఛయింపక అందరు రక్షణపొందవలయునని మన ప్రభువు కోరుకొనుచున్నాడు. దేవుని స్వంత ప్రజలైన ఇశ్రాయేలీయులు ప్రభువైన యేసుక్రీస్తును తమ క్రీస్తుగా అంగీకరించక తిరస్కరించారు మరియు దారి తప్పిపోయారు. వారు తమ హృదయములను కఠినపరచుకొన్నారు కావున ద్రాక్షాతోటలో అంజూరపు చెట్టు నాటబడినట్లుగా అన్యజనులు రక్షణ పొందుటకు ప్రవేశమును పొందుకున్నారు. ప్రవేశించినవారు, ఫలములను ఫలించి చూపవలసినవారై యున్నారు!

## ఒలీవచెట్టు!

ఇశ్రాయేలు దేశములో ఒలీవ చాలా ప్రాముఖ్యమైన పంట! ఒలీవ మరియు ద్రాక్షాతోటలు ఇశ్రాయేలు దేశములోని ప్రతి ప్రాంతమంతయు పండు ముఖ్య పంటలై యున్నాయి. ఒలీవ చాల డబ్బును తీసుకొనివచ్చే పంటయై ఉన్నది ఏలయనగా దాని విత్తనముల నుండి నూనె తీయబడుతుంది. ఒలీవ నూనె అనునది ప్రపంచమంతట చాలా పేరుగాంచినది.

ఒలీవ పంట అనునది డబ్బును కలుగజేయు పంటగా మనము చూసాము. మనము పరిశుద్ధ గ్రంథములో ఒక సంఘటనను చూస్తాము. ఇశ్రాయేలు ప్రవక్త అప్పులు ఉంచి చనిపోయాడు. డబ్బులు ఇచ్చినవారు వచ్చి అప్పులు చెల్లించుమని లేక ఆమెయొక్క ఇద్దరు కుమారులను దాసులుగా ఉండుటకు అప్పగించుమని ప్రవక్త భార్యకు చెప్పారు. ఏమి చేయాలో తెలియక, ఆ విధవరాలు ప్రవక్తయైన ఏలీషాకు ఆ విషయమును వివరించినది. "ఎలీషా" నా వలన నీకేమి కావలెను? నీ యింటిలో ఏమి యున్నదో అది నాకు తెలియజెప్పుమనెను. అందుకామె నీ దాసురాలనైన నా యింటిలో నూనెకుండ యొకటి యున్నది, అది తప్ప మరేమియు లేదనెను. అతడు నీవు బయటికి పోయి, నీ యిరుగు పొరుగువారందరి యొద్ద దొరుక గలిగిన వట్టి పాత్రలన్నిటిని ఎరవు పుచ్చుకొనుము, అప్పుడు నీవు నీ యింటిలోకి వచ్చి నీవును నీ కుమారులును లోపల నుండి తలుపుమూసి, ఆ పాత్రలన్నిటిలో నూనె పోసి, నిండినవి యొకతట్టున ఉంచుమని ఆమెతో సెలవియ్యగా ఆమె అతని యొద్దనుండి పోయి, తానును కుమారులును లోపలనుండి తలుపుమూసి, కుమారులు తెచ్చిన పాత్రలలో నూనె పోసెను. పాత్రలన్నియు నిండిన తరువాత ఇంక పాత్రలు తెమ్మని ఆమె తన కుమారునితో చెప్పగా వారు మరేమియు లేవని చెప్పెను. అంతలో నూనె నిలిచిపోయెను. ఆమె దైవజనుడైన అతని యొద్దకు వచ్చి సంగతి తెలియజెప్పగా అతడు నీవు పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలిన దానితో నీవును నీ పిల్లలను బ్రదుకుడని ఆమెతో చెప్పెను ( 2 రాజులు 4 : 1-7). ఒలీవనూనె అప్పులు చెల్లించుటకు ఆమెకు సహాయపడినది.

పౌలు, రోమా 11 : 17నందు ఇశ్రాయేలీయులు రక్షకుడిని తృణీకరించడము ద్వార అన్యజనులకు దేవుడు రక్షణను అనుగ్రహించాడని తెలియజేశాడు.

అయితే కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవ కొమ్మవై యున్న నీవు వాటి మధ్యన అంటుకట్టబడి, ఒలీవచెట్టుయొక్క సారవంతమైన వేరులో వాటితో కలిసి పాలు పొందినయెడల, ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము (రోమా 11 : 17).

ఇశ్రాయేలీయుల తృణీకారము కారణమున పౌలు అన్యజనులకు రక్షణ అనుగ్రహించబడినదని చెప్పాడు. దీనికిగాను, ఒలీవచెట్టు శాఖలలో కొన్ని విరిచివేయబడి దాని యొక్క స్థలములో అడవి ఒలీవ చెట్టుల (అన్యజనులు) కొమ్మలు అంటుకట్టబడ్డాయి. ప్రభువైన యేసుక్రీస్తు ఈ విధముగా చెప్పాడు..... రక్షణ యూదులలోనుండియే కలుగుచున్నది...... ( యోహాను 4 : 22). పౌలు- అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠినమనస్సు కొంతమట్టుకు కలిగెను ( రోమా 11 : 25). ఇశ్రాయేలు ప్రజలలో కొందరు వారి హృదయములను కఠినపరచుకున్నారు మరియు అన్యజనుల ప్రవేశము పూర్తిఅయ్యేంతవరకు వారు అదే స్థితిలో ఉందురు. కాబట్టి, అన్యజనులు ఈ అవకాశమును రక్షణకై సద్వినియోగము చేసుకోవాలి మరియు దేవుని రాజ్యములో ప్రవేశించుటకు వారిని వారు అర్హులుగా చేసుకోవాలి.

దేవుడు తన ప్రజలను లోకములోనుండి పిలిచాడు మరియు ఇతరులకు ఇవ్వని ప్రత్యేకమైన వరములను ఆయన వారికి ఇచ్చాడు. కాబట్టి, పిలుపు మరియు వరములు దేవునిచేత ఆయన ప్రజలకు ఇవ్వబడియున్నాయి ఆయన వాటివిషయమై పశ్చాత్తాపపడడు (రోమా 11 :29).

కాబట్టి విమోచకుడు సీయోనులో నుండి వచ్చి యాకోబులో ఉన్న అపనమ్మకమును తొలగించును.

సంఘము ఎత్తబడిన తరువాత, మరువబడిన ఇశ్రాయేలీయులు దేవుని రాజ్యములో ప్రవేశించే ప్రత్యేక అవకాశమును కలిగియుందురు. సంఘము ఎత్తబడిన తరువాత భూమిమీద, సముద్రముమీద లేక ఏదైనా చెట్టుమీద గాలి వీచకుండునట్లు నలుగురు దేవదూతలు భూమియొక్క నాలుగు దిక్కులను పట్టుకున్నట్లుగా దూతలు కనిపిస్తారు. మరొక దూత, జీవముగల దేవుని ముద్ర కలిగి నలుగురు దేవదూతలతో బిగ్గరగా క్రింది విధముగా చెప్పినది-మన దేవుని దాసుల నుదుటిమీద ముద్రించువరకు భూమికిగాని, సముద్రమునకు గాను లేక చెట్లకు గాను ఏ హాని చేయవద్దు. ముద్రించబడినవారందరు 1,44,000 మంది అనగా ప్రతి గోత్రమునుండి 12,000 మంది. దాను గోత్రము తప్పిపోయినది మరియు దాని స్థలములో మనష్షే గోత్రము వచ్చి 12 గోత్రములను పూర్తిచేసినది. ఈ ముద్రింపబడినవారు ఏడేండ్ల శ్రమలకాలములో మొదటి మూడు సంవత్సరముల ఆరు నెలల కాలములో కొనిపోబడుదురు, ఎక్కడనుండియైతే అంత్య క్రీస్తు లోకమును పరిపాలనచేస్తాడో.

ఈ 1,44,000 వ్యక్తులు ప్రభువైన యేసుక్రీస్తుకు చెందిన ప్రత్యేకమైన ప్రజలు ఏలయనగా వీరు స్త్రీలతో అపవిత్ర పరచబడనివారు, అనగా ప్రకటన గ్రంథము 17వ అధ్యాయములో చెప్పబడిన వ్యభిచారి యొక్క విగ్రహారాధనతో తమను తాము అపవిత్రపరచుకొననివారు. వారు సింహాసనము ఎదుట క్రొత్తపాట పాడారు మరియు భూమినుండి విడిపించబడిన 1,44,000 మంది తప్ప ఆ పాటను ఎవ్వరు కూడ నేర్చుకొనలేరు. వారు స్త్రీలతో అపవిత్రపరచబడినవారు కాదు మరియు గొఱ్ఱెపిల్ల ఎక్కడికి వెళ్లితే అక్కడికి వెళ్లువారు. సంఘము ఎత్తబడిన తరువాత పరలోకమునకు తీసుకొనిపోబడేవారిలో వీరే మొదటి సమూహపువారు!

1,44,000 మంది సంఘము ఎత్తబడే సమయములో మరువబడ్డారు ఏలయనగా వారు పవిత్రత మరియు ప్రతిష్ఠించుట అను ప్రమాణతలో వారు పరిపూర్ణులు కాలేదు. అయితే వారు దేవుని వాక్యములో మరియు ఆయన శాసనములలో స్థిరులై విగ్రహారాధనచేత అపవిత్రపరచబడలేదు. కాబట్టి, దేవుడు వారికి ప్రత్యేక సంజ్ఞను విస్తరింపజేశాడు.

## రక్షణ పొందుకొనుటకు యూదాకు చివరి అవకాశము!

సంఘము ఎత్తబడు సమయములో మరవబడిన శేషజనమైన యూదాను ఇంకను రక్షించుటకు దేవుడు మనస్సు కలిగియున్నాడు మరియు అనూహ్యమైన 1,44,000 మంది ప్రత్యేక ప్రజలు కూడ. వాక్యము సెలవిచ్చునదేమనగా- ఏలయనగా, దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తాపపడడు (రోమా 11 : 29).

వారు మెస్సీయాను తృణీకరించినప్పటికి దేవుడు నమ్మదగినవాడు. బైబిల్ సెలవిచ్చునదేమనగా- దావీదు సంతతివారి మీదను యెరూషలేము నివాసులమీదను కరుణనొందించు ఆత్మను విజ్ఞాపన చేయు ఆత్మను నేను కుమ్మరింపగా వారు తాము పొడిచిన నా మీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు, తన జ్యేష్ఠపుత్రుని విషయమై యొకడు ప్రలాపించునట్లు అతని విషయమై దుఃఖించుచు ప్రలాపింతురు (జెకర్యా 12 : 10).

యూదులు యేసును తిరస్కరించి ముఖమును వ్యతిరేకముగా త్రిప్పుకొన్నప్ప టికి, ప్రభువు కృప మరియు విజ్ఞాపన గల ఆత్మను వారిమీద కుమ్మరించుటకు సంతోషపడ్డాడు. వారి అపవిత్రమైన కార్యములకు వారు బాధపడుదురు. దేశమంతట జనులలో రెండు భాగములవారు తెగవేయబడి చత్తురు (అంత్యక్రీస్తు పరిపాలించుచున్న ఏడేండ్ల శ్రమలలోని రెండవ భాగములో ఇది జరుగవచ్చును) మూడవ భాగము వారు శేషింతురు, అనగా తీవ్రమైన పరీక్ష ద్వార (జెకర్యా 13 : 8,9).

...... తరువాయి భాగము 9వ పేజిలో

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957,
CHEPAUK, CHENNAI-600 005.
Ph: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell: 98410 71852, 95661 31858
E.mail: biblecor@yahoo.co.in

## TAX EXEMPTION

Donations by any individual or organization from India to **Echo of His Call Educational Trust** are eligible for Income Tax exemption under Section 80G of the Income Tax Act. Official receipts will be issued for this purpose. Please make your Demand Drafts / Cheques / M.O. for such donations in favour of **Echo of His Call Educational Trust** and send to us.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

## చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

### నేను ఏ విధముగా పెరిగాను?

నేను 1949వ సంవత్సరము జూన్ 03వ తేదిన జన్మించాను. నా కుటుంబములో నేను మొదటి మగబిడ్డను కావున నా తలిదండ్రులు, అవ్వ తాతలు మరియు ఇతర కుటుంబ సభ్యులు నేను క్రైస్తవ యాజకుడిని కావాలని కోరుకున్నారు. కాబట్టి వారు నన్ను ప్రార్థనలో మరియు బైబిల్ జ్ఞానములో పెంచారు.



సంఘములో నిర్వహించు పిల్లలకొరకైన సండేస్కూలునందు నేను పాలిభాగస్థుడను అయ్యేటట్లు చేశారు. మా సంఘం వరి పొలముల మధ్యలో ఉన్న గదిలో కూడుకొనేది మరియు దానిని చేరుకొనుటకు సరియైన మార్గము ఉండేదికాదు. కాబట్టి నా మేనమామ ఆదివారము మరియు ఇతర దినములలో నన్ను తన భుజములమీద ఎక్కించుకొని వెళ్లేవాడు. నా తల్లి మరియు నా ఆంటీ ఎల్లప్పుడు నా ప్రక్కనే ఉండేవారు.

సండేస్కూలు టీచర్లు, రెవరెండ్. ఏలీయాస్, బేబి, డైసీ, సిస్టర్. రెత్నమ్, ఆంటీ జ్ఞానసెల్వామ్ మరియు గ్రేస్ నా బాల్య దినములలోనే ప్రభువైన యేసుక్రీస్తు దగ్గరకు నన్ను నడిపించారు. నేను నగటు మరియు అనారోగ్యముతో ఉన్న బాలుడను. కాబట్టి నా ఉపాధ్యాయులు నన్ను ఎంతగానో ప్రేమించారు. కాబోవు దేవుని సేవకుడిని నేను పెంచుతున్నట్లు నా తల్లి హృదయపూర్వకముగా విశ్వసించినది. నా పట్ల జాగ్రత్త తీసుకొని అది దేవునికి పరిచర్య అని భావించినది కాబట్టి సంఘములో నిర్వహించబడు ఉదయకాలము, మధ్యాహ్నము మరియు సాయంకాలవు కార్యక్రమములలో నేను పాలువంపులు పంచుకొనునట్లు జాగ్రత్త తీసుకొనినది.

### చిన్న పిల్లలను ప్రేమించు ప్రభువు!

నా తల్లి తన ప్రక్కనే నన్ను కూర్చొన బెట్టుకొనేది, పాటలు పాడుటకు మరియు శ్రద్ధతో దేవుని మాటలు వినుటకు నన్ను ప్రోత్సహించేది. రెవరెండ్. ఐ. ఆర్. హెచ్. జ్ఞానదాసన్ ఆ దినములలో నెయ్యూరు ప్రధాన సంఘమునకు ముఖ్య కాపరిగా ఉండేవాడు. ఆయన నన్ను ప్రతిష్ఠించి నాకు శ్యామ్ సెల్వ రాజ్ అను పేరును నామకరణము చేశాడు. ఈ బాలుడు సమూయేలువలె పెరుగునని నన్ను ఆశీర్వదించాడు. అతడు ధనవంతుడు మరియు ప్రధానమైన దేవుని సేవకులలో ఒకడుగా ఉంటాడని చెప్పాడు.

ఆ దినములలో, నా తలిదండ్రులు మరియు క్రిస్టమస్ కాలమున చాలా సంతోషముగా ఉండేవారము. పిల్లలు బైబిల్ వాక్యములను కంఠస్థము చేసేవారము, చెప్పేవారము మరియు ప్రతి సంవత్సరము బహుమతులు పొందుకొనేవారము. 1952వ సంవత్సరములో నేను కంఠస్థము చేసిన వాక్యమును నేను జ్ఞాపకము ఉంచుకున్నాను.

వెంటనే పరలోక సైన్య సమూహము ఆ దూతతో కూడనుండి దేవుని స్తోత్రము చేయుచుండెను (లూకా 2:13).

1956వ సంవత్సరములో, అనగా నేను 7 సంవత్సరముల వయస్సులో ఉన్నప్పుడు, గౌరవనీయులైన శ్రీ దేవదాసుగారు అనగా మా కాపరిగారు వాక్యము చెప్పుచున్న సమయములో నేను వాక్యము వినుచుంటిని. ఆ సమయములో పరిశుద్ధాత్ముడు తనకు తాను నాకు బయలుపరచుకున్నాడు. దేవుడు నన్ను ప్రేమించుచున్నాడని నేను ప్రభువు వర్తమానమును చాలా స్పష్టముగా విన్నాను. ఆ ప్రభావము నాలో చాలా బలముగా ఉన్నందున, నేను బలముగా ఏడ్చుట ప్రారంభము చేశాను. దేవుని సన్నిధి నాలోనికి వచ్చుట నేను స్పష్టముగా చూచాను. నా తల్లి నన్ను ఎంతో జాగ్రత్తగా గమనించుచు ఉండెను.

ప్రార్థన కార్యక్రమము ముగించబడిన తరువాత, నేను నా తల్లిని ఈ విధముగా అడిగాను. అమ్మా, పాస్టర్‌గారు పరలోకమునకు వెళ్లి యేసును చూస్తాడా? నా తల్లి నాకు అవును కుమారుడా! అని బదులిచ్చెను. నేను కూడ పరలోకమునకు వెళ్లాలి మరియు యేసును చూడాలని కోరుకొనుచున్నాను ఇది సాధ్యమేనా అని నేను వెంటనే చెప్పాను. నీవు ఈ లోకములో జీవించుచున్న సమయములోనే యేసును విశ్వసించి అంగీకరించినట్లయితే, నీ కోరిక నిశ్చయముగా నెరవేర్చబడుతుందని చెప్పినది.

ఇట్లు, నేను యేసును నా రక్షకుడిగా అంగీకరించుటకు నా తల్లి నాకు సహాయము చేసినది. ఆ దినమునుండి, నాలో ఒక ఆత్మ ప్రవేశించినట్లుగా నేను గ్రహించగలిగాను మరియు నేను ఎల్లవేళల దేవుని సన్నిధిని అనుభవించగలిగాను.

నేను కన్నాతువిలైలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతినందు చేర్పించబడ్డాను. అప్పుడు తమిళము నా మొదటి భాషగా ఉండేది. నా అవ్వ ప్రతిరోజు నన్ను పాఠశాలకు తీసుకొని వెళ్లి ఇంటికి మరల క్షేమముగా తీసుకొని వచ్చేది. ప్రతిరోజు నా తల్లి తన కుడిచేతిని నా తల మీద ఉంచి పాఠశాలకు నేను బయలు దేరకమునుపు ఈ విధముగా ప్రార్థించేది. ప్రియమైన దేవా, ఈ రోజు మా బాలుడు పాఠశాలలో ఏ పాఠములు నేర్చుకొన్నను, భవిష్యత్తులో మీ రాజ్య విస్తరణకు సహాయపడునట్లు సహాయము చేయుము.

పాఠశాలలోని ఉపాధ్యాయులు కూడ భవిష్యత్తులో నేను దేవుని సేవకుడిని అవుతానని విశ్వసించారు. కావున, వారు నన్ను ప్రేమించి నాకు మంచి విద్యాభ్యాసమును అనుగ్రహించారు. అయితే అప్పుడు నేను సరిగ్గా ప్రవర్తించలేదు. నేను ఐదవ తరగతికి వచ్చే వరకు ఆ పాఠశాలలో ఇంగ్లీషు భాష నేర్పించలేదు.

1957వ సంవత్సరములో మా సంఘ సండేస్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలైన సహోదరి రెత్న నాకు ఈ విధముగా తెలియజేసినది.

బైబిల్ వాక్యముల కంఠస్థపోటీలో నీ పేరు లేదు. దేవుని చిత్తమైతే, వచ్చే సంవత్సరము నీకు అవకాశము వస్తుంది.

ఇది విన్న తరువాత నా హృదయము పగిలినది మరియు నా తల్లికి నేను ఏడ్చుకుంటు ఈ విషయమును చెప్పాను. నా తల్లి ఈ విధముగా నాకు సలహాను ఇచ్చినది- వచ్చే గురువారము, శుక్రవారము మరియు శనివారము రాత్రి సమయాలలో ఆహారమును తగ్గించి దేవుని యెదుట మోకరించి మన తండ్రియైన యేసునకు నాకు ఇప్పుడు ఏమి చెప్పావో దానిని చెప్పుము. ఆమె నాకు 2 పాటలు కూడ నాకు నేర్పించినది.

1. దేవుని ప్రేమించు పిల్లలు
ఇబ్బందిలో భయపడరు
పంజరములో ఉన్న ఒక చిలుక ఏ విధముగా క్షేమముగా ఉంటుందో
అదే విధముగా యేసు తన సేవకొరకు నిన్ను కాపాడును....

2. నా ప్రాణమునకు కాపరియైన నా ప్రియమైన దేవా!
నా హృదయ యొక్క ఆనందమా!
నీకు సమీపముగా వచ్చుటకు నేను ఆసక్తితో ముందుకు వచ్చుచున్నాను.

పల్లవి

నేను ప్రార్థించు సమయములో మాట్లాడుము!
నీ కోరికను నాకు చూపించుము, ఆ విధముగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉన్నాను

1. నిజమైన విమోచకుడికి లోబడువారు
వారి ఆత్మకు ఆదరణ కలిగించు స్థలమును కలిగియుందురు
ఈ స్థలమును నేను కూడ దర్శించుదును
నా ప్రియుడా, నా ప్రార్థనను వినుము
-మాట్లాడుము

2. పాపులపట్ల మీ ప్రేమ
నా ప్రవర్తన ద్వార కనుబరచనిమ్ము
కల్వరి ఆత్మతో నన్ను అభిషేకించుము
అప్పుడు నేను నా యుద్ధములను జయించగలను
- మాట్లాడుము.

3. నా బ్రదుకు కాలమంతయు
మీరు నడిచిన మార్గములో నేను నడచుదును
నాకు సంబంధించినదంతయు నేను నీకు ఇచ్చెదను
ఓ విమోచకుడా, నీ శక్తిని నాకు ఇవ్వుము
-మాట్లాడుము.

క్రిస్టమస్ రోజున మా సంఘములో వాక్యమును కంఠస్థము చేసి చెప్పు అవకాశమును ఇవ్వమని నేను కన్నీళ్లతో ప్రార్థించుచు నేను ఈ పాటలను ఆ మూడు దినములు పాడుచుంటిని.

మొదటిసారి, ప్రభువైన దేవుడు నా ప్రార్థన విన్నాడు. ఆ ఆదివారము తెల్లవారుజామున మా కుటుంబము ప్రార్థనకు వెళుచున్న సమయములో మా కాపరియైన దేవదానం నన్ను మార్గమధ్యములో కలిశాడు. ఆ సమయములో అతడు అకస్మాత్తుగా నా వైపునకు చూచి ఈ విధముగా అడిగాడు, ఏ వచనము లేక ఏ పాట నీవు ఈ క్రిస్టమస్ దినమున పాడుటకు లేక చెప్పుటకు ఇచ్చావు. నా తల్లి అప్పుడు ఏమి ఇవ్వలేదని చెప్పినది.

పాస్టర్ నాతో, ఇతర పిల్లలు ఒక వచనము మాత్రమే కంఠస్థము చేయుదురు అయితే నీవు 23వ కీర్తన అంతయు కంఠస్థము చేయుమని చెప్పాడు. నేను 23వ కీర్తనలోని 6 వచనములను నేర్చుకొని కార్యక్రమములో ఎటువంచి పొరపాటు లేకుండ చెప్పాను. కాబట్టి, వారు నన్ను మొదటి బహుమతి కొరకు ఎన్నుకొని నాకు అందమైన సబ్బు పెట్టెను అందించారు. ఈ సంఘటన నాలో గొప్ప ఆనందమును మరియు ధైర్యమును యేసువైపునకు వచ్చుటలో పుట్టించిది. నేను ప్రార్థనయందు గొప్ప విశ్వాసము మరియు నమ్మకమును అభివృద్ధి చేసుకున్నాను.



నాకు మొక్కుపెట్టుము అనేది నన్ను నడిపించే పోస్టుగా మారినది (యిర్మీయా 33 : 3) ప్రార్థనయందు నేను దేవునితో సంబంధము కలిగియుండుటకు ప్రారంభము చేశాను.

************

7వ పేజి తరువాయి భాగము......

యూదులు లేక అన్యజనులు అనగా ఎవరైతే సంఘము ఎత్తబడుటలో పాలుపంపులు పంచుకుంటారో వారు ధన్యులు. సంఘము ఎత్తబడిన తరువాతే దేవుని రాజ్యములో ప్రవేశించుటకు యూదులకు అవకాశము ఉంటుంది, అది కూడ అవకాశము మరియు తీవ్రమైన పరీక్షలను దాటిన తరువాత మాత్రమే! కాబట్టి, నేడే రక్షణ దినము ప్రభువైన యేసుక్రీస్తును హత్తుకొనుటకు ఇదియే సరియైన సమయము మరియు సంఘము ఎత్తబడు సమయములో ఎత్తబడుటకు ఖచ్చితమైన అవకాశమును పొందుకొనుటకు ఆయనయొక్క స్వంత కుమారునిగా లేక కుమార్తెగా జీవించుము. ఇశ్రాయేలీయుల జీవితములలో ద్రాక్షవల్లి ఎంతో ప్రాముఖ్యమైనది. ఇది కష్టపడి తీవ్రముగా పనిచేయు పరిశ్రమము. అధిక సంఖ్యలో ప్రజలు పాలుపంపులు పొందుకున్నారు. వివాహ కుటుంబములలో మరియు ఇతర గృహ ఉపయోగములలో ద్రాక్షారసము ఎక్కువగా ఉపయోగపడుతుంది.

అంజూరపు చెట్టు చాలా ఎత్తుగా పెరుగు చెట్టు, అన్ని వైపులకు తన శాఖలను విస్తరింపజేస్తుంది. అది ఇశ్రాయేలులో విస్తారముగా పెరుగుతుంది. ఇది ఇండియాలో కూడ పెరుగుతుంది. ఇది ప్రధానమైన ఆహారముగా మరియు వైద్యపరముగా ఉపయోగపడుతుంది. ఇది కాలములలో ఫలములను ఇస్తుంది. ఒకరోజు యేసు మరియు ఆయన శిష్యులు బేతని నుండి బయటకు వెళ్లారు. ఆయన అంజూరపు చెట్టు పూర్తిగా ఆకులతో నిండియుండుటను చూశాడు. యేసు ఫలముల కొరకు వెదకాడు అయితే ఏమియు దొరకలేదు. నీ పండ్లు ఎవరును తినకుందురు గాక అని యేసు దానిని శపించాడు (మార్కు 11 : 12-14). ద్రాక్షతోటలో అంజూరపు చెట్టు యూదులతో అన్యజనులను అంటుకట్టుట అను దానిని సూచిస్తుంది. రక్షణ యూదులలోనుండియే వచ్చును, దేవుడు తన సమృద్ధియైన కృపలో రక్షణను వారికి అనుగ్రహించాడు. వారు అగ్నిలో వడవేయబడకుండ అవకాశమును సద్వినియోగము చేసుకొని మంచి ఫలములు ఫలించాలి.

ఒలీవ అనునది మంచి డబ్బును తీసుకొని వచ్చు పంట. ఇది ఇశ్రాయేలు అంతటిలో పండుతుంది. ఇది నూనె విషయములో ప్రసిద్ధి గాంచినది. ఇది వంటకు, వెలుతురుకు మరియు ఇతర వైద్య అవసరములకు కూడ ఉపయోగపడుతుంది. ఈ నూనెను ముఖముమీద నిరంతరము ఉపయోగించినట్లయితే అది ప్రకాశించును.

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

అందుమూలమున భూమిలోనుండి ఆహారమును నరుల హృదయమును సంతోషపెట్టు ద్రాక్షారసమును వారి మొగములకు మెరుగు నిచ్చు తైలమును నరుల హృదయమును బలపరచు ఆహారమును ఆయన పుట్టించుచున్నాడు ( కీర్తనలు 104 : 15).

ద్రాక్షావల్లివలె, అంజూరపుచెట్టువలె మరియు ఒలీవ చెట్టు వలె దేశమునకు ఉపయోగపడదాము మరియు అంతకంటే ఎక్కువగా మన విమోచకుడు మరియు రక్షకుడైన యేసుక్రీస్తునకు ఉపయోగపడదాము! హల్లెలూయా!

*************

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | S. Sam Selva Raj |
| A/C No. | : | 1023 2934 679 |
| IFSC | : | SBIN 00 00 249 |
| SWIFT CODE | : | SBI NIN BB 455 |

### 2. Bank : ICICI Bank

| | | |
|---|---|---|
| Branch | : | Anna Salai, Chennai-6 |
| Name | : | Echo of His Call |
| A/C No. | : | 6038 0502 2319 |
| IFSC | : | ICIC 000 6038 |

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

| | | |
|---|---|---|
| Branch | : | Triplicane, Chennai-5 |
| Name | : | Echo of His Call Educational Trust |
| A/C No. | : | 1023 2923 805 |
| IFSC | : | SBIN 00 00 249 |

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ

*****

E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-  జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
ECHO OF HIS CALL
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATIONS BY ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 7th MARCH, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at Echo of His Call Printers, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.